నేటి దినపత్రిక
సూర్య
17వ
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,24 జనవరి 2024


# యువగళంతో టీడీపీ బలోపేతం

– ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు – కాపా శ్రీనివాసరావు సారథ్యం



**నూజివీడు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అయిందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రావిచెర్ల గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాసరావు చెప్పారు. యువ నాయకులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, పార్టీ అభిమానులు మధ్య పండుగ వాతావరణం లో కాపా శ్రీనివాస్ రావు కేక్ కట్ చేసి మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళంతో లోకేష్ నిర్వహించిన పాదయాత్రతో ప్రభుత్వ పెద్దల గుండెల్లో పరుగులు పెట్టించారని చెప్పారు. రాష్ట్ర యువత ఆశలను నెరవేర్చే దిశగా లోకేష్ వేస్తున్న అడుగులు రాష్ట్ర భవిష్యత్తు దిశా దశ లను మార్చడం తధ్యమని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా పంచాయతీరాజ్ శాఖను దేశంలోనే తలమానికంగా నిలిపి ఎన్నో అవార్డులు తీసుకువచ్చిన ఘనత లోకేష్ దేనని అన్నారు. నేడు పంచాయతీలలో కనిపిస్తున్న అభివృద్ధి ఆయన ఆలోచన రూపమే అన్నారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం జనసేన కూటమి ఘనవిజయం సాధిస్తుందని, ఈ ప్రభుత్వ హాయంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కాపా శ్రీనివాసరావు దిమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని యువతకు మార్గ నిర్దేశకుడిగా లోకేష్ ఉంటారని, రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తారన్నారు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర సర్వతో ముఖాబివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ తెలుగుదేశం జనసేన కూటమి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కాపా శ్రీనివాసరావు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పొదుపు సంఘాలకు నాలుగో విడత వైఎస్సార్ ఆసరా

## జిల్లాలో 39 వేల 574 స్వయం సహాయక సంఘాల ఖాతాలకు జమ
## 3,89,801 మంది మహిళలకు 362.59 కోట్లు లబ్ది




**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాలో 39,574 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 3,89,801 మంది మహిళలకు వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత కింద రూ. 362.59 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. అనంతపురం జిల్లా ఉరవకొండ బహిరంగ సభ నుంచి మంగళవారం వైఎస్సార్ ఆసరా పథకం కింద నాలుగో విడత నిధులు నేరుగా స్వయం సహాయక పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల ఖాతాల్లోరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జమచేశారు.రాష్ట్ర వ్యాప్తంగా 7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది అక్కచెల్లెమ్మలకు రూ.6,394.83కోట్లు నేడువారి ఖాతాల్లో ముఖ్యమంత్రి జమ చేశారు.ఈ కార్యక్రమంలో ఏలూరు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, డిఆర్‌డిఏ పిడి డా.ఆర్‌విజయరాజు,మెప్మాపిడి ఇమ్మానియేల్,పలు స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ 39 వేల 574 స్వయం మహిళా సంఘాలకు 362.59 కోట్ల రూపాయల విలువగల మెగా చెక్కును అందజేశారు.

ఏలూరు జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో డిఆర్ డిఏ 34,569 మహిళా సంఘాలకు చెందిన 3,43,717 మంది మహిళలకు రూ. 319.53 కోట్లు, అర్బన్ ప్రాంతంలో(మెప్మా) 5,005 మహిళా సంఘాలకు చెందిన 46,084 మంది మహిళలకు రూ. 43.06 కోట్లు వారి బ్యాంకు ఖాతాలకు జమచేయడం జరిగిందన్నారు.చింతలపూడి నియోజకవర్గంలో6685 మహిళా సంఘాలకు చెందిన 65,922 మంది మహిళలకు రూ.74.91 కోట్లు, దెందులూరునియోజక వర్గంలో 5,438 మహిళా సంఘాలకు చెందిన 53,104 మంది మహిళలకురూ.53.70కోట్లు, ఏలూరునియోజక వర్గంలో3,619 మహిళా సంఘాలకు చెందిన 33,002 మంది మహిళలకు రూ.27.80కోట్లు,గోపాలపురం నియోజక వర్గంలోని ద్వారకాతిరుమల మండలంలో 1,524మహిళా సంఘాలకు చెందిన 15,251 మంది మహిళలకు రూ.16.09 కోట్లు, కైకలూరు నియోజకవర్గంలో 5,181 మహిళా సంఘాలకు చెందిన52,953మంది మహిళలకు రూ.46.73 కోట్లు,నూజివీడు నియోజక వర్గంలో 5,771మహిళా సంఘాలకు చెందిన 59,584 మంది మహిళలకు రూ.53.56 కోట్లు, పోలవరం నియోజకవర్గంలో 6,200 మహిళా సంఘాలకు చెందిన 59,170 మంది మహిళలకు రూ.44.18 కోట్లు, ఉంగుటూరు నియోజకవర్గంలో 5,156 మహిళా సంఘాలకు చెందిన 50,815 మంది మహిళలక రూ.45.63కోట్లు, జమచేయడం జరిగిందన్నారు.

# షర్మిల వెంట నడిచేదెవరు?

## పాత తరం కాంగ్రెస్ వారితో పాటు అసంతృప్తి నేతలు కలిసి వస్తారా?
## 15అసెంబ్లీ, 2 పార్లమెంటు స్థానాల్లో పోటీ చేస్తారా?



**ఏలూరు, సూర్యబ్యూరో :** పీసీసీ పగ్గాలు నూతనంగా చేపట్టిన దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైయస్సార్ షర్మిల ఈనెల 25వ తేదీన రాష్ట్ర కాంగ్రెస్ అధినేతగా తొలిసారి ఏలూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఏలూరులో జరిగే సమావేశంలో పాల్గొంటున్నారు. పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన వెంటనే ఇచ్చాపురం నుండి పర్యటన ప్రారంభించారు. అందులో భాగంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటనకు వస్తున్నారు. అయితే పార్టీలో సాంప్రదాయక నాయకులు ఉన్నారు. వారు చాలా సీనియర్ నాయకులు. ప్రజలకు ఇతోదికంగా సేవలు అందించిన వారే. అయితే వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత కొందరు కొన్ని పార్టీలలో చేరగా, కాంగ్రెస్ పై చెక్కుచెదరని అభిమానంతో ఉన్న ముఖ్య నాయకులు ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అయినప్పటికీ వారి వారి స్థాయిలో ప్రజా సేవ చేస్తూనే ఉన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు,ఆపార్టీ అభిమానులు ముఖ్య నేతలను రోజూ కలుస్తూనే ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయాక, వైయస్సార్సీపి ఆవిర్భవించాక, ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో తన ఉనికిని కోల్పోయిన సంగతి విధితమే. రాష్ట్రాన్ని విడదీసిన పాపం కాంగ్రెస్ దే అనే ఆగ్రహంతో ప్రజలు ఉన్న మాట వాస్తవం. ఈ పరిస్థితులలో ఏఐసీసీ ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్‌కు పునరుజ్జీవాన్ని కల్పించాలనే ధ్యేయంతో అడుగులు వేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదాపై ప్రధానిగా రాహుల్ గాంధీ తొలి సంతకం చేస్తారని కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తోంది.అందులో భాగంగా వైయస్ షర్మిలకు రాష్ట్ర కాంగ్రెస్ పగ్గాలు అందించారు. ఆమె కూడాఇదే వాగ్దానం చేస్తోంది.ఇక ఎన్నికలు రానున్న తరుణంలో, ఫైర్ బ్రాండ్ గా మారిన షర్మిల వెంట ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఎవరెవరునడుస్తారనేఅంశం చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎంపీ, రాజకీయ కురువృద్ధులు కనుమూరి బాపిరాజు, కరాటం రాంబాబు, జెట్టి గురునాధరావు, రాజనాల రామ్మోహన్ రావు, మార్నీడి బాబ్జి తదితర ఎందరో సీనియర్ నాయకులు కాంగ్రెస్ లోనే కొనసాగుతున్నారు. దాదాపుగా అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.వారు షర్మిల వెంట పార్టీ అభివృద్ధి కోసం అడుగులు వేస్తారనడంలో సందేహం లేదు. దీనికి తోడు వైఎస్ఆర్సిపి, టిడిపి, జనసేన పార్టీలలో అసంతృప్తితో ఉన్న కొందరు నాయకులు కూడా చేరతారా? జిల్లాలో కాంగ్రెస్ కు కొంతలో కొంతైనా అనుకూల వాతావరణం ఉంటుందా?15 అసెంబ్లీ స్థానాలకు,2 రెండు పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తారా? ఎవరితోనైనా పొత్తు ఉంటుందా? తదితర ప్రశ్నలకు త్వరలోనే స్పష్టత రానుంది.

## ఉపయోగంలో లేని చెక్ బుక్కులు,స్టాంపులు దగ్ధం చేసిన అధికారులు

– డిఆర్ఓ,డిటిఓ,జిల్లా రిజిస్ట్రార్,డీఎస్పి సమక్షంలో దహనం



**ఏలూరు,మేజర్ న్యూస్ :**ప్రభుత్వ ఆదేశాలమేరకు మంగళవారం ఏలూరు జిల్లా పరిధిలోని ఎనిమిది ఉప ఖజానా కార్యాలయములు, జిల్లా ఖజానా కార్యాలయము లకు సంభందించిన ఉపయోగములో లేని 3420 చెక్కు బుక్కులు, రూ. 16,12,985.60 విలువైన వివిధ రకముల స్టాంపులు జిల్లా ఖజానా కార్యాలయము ఆవరణలో ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశముల మేరకు జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు నేతృత్వంలో జిల్లా రిజిస్ట్రార్, డిప్యూటీ కార్య నిర్వహణ అధికారి, డిప్యుటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఏలూరు జిల్లా ఖజానా అధికారుల సమక్షములో దహనము చేయడము జరిగిందని జిల్లా ఖజానాధికారి టి.కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమములో ఏలూరు జిల్లాలోని ఉపఖజానా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భముగా జిల్లా ఖజానా అధికారి టి. కృష్ణ మాట్లాడుతూ జి.ఓ. నెంబర్ 135 ప్రకారము గత చాల కాలముగా ఉపయోగములో లేని వివిధ రకముల స్టాంపులు, చెక్కు బుక్కులు దహనము చేయమని ప్రభుత్వము వారు ఆదేశములు జారీచేసినారు. ఈ జి.ఓ. ప్రకారము ప్రభుత్వము జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యములో పదిమంది జిల్లా స్థాయి అధికారులతో ఒక కమిటిని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కమిటి, ఆదేశము ప్రకారము ఈరోజు ఉపయోగములో లేని చెక్కు బుక్కులు, వివిధ రకముల స్టాంపులు జిల్లా ఖజానా కార్యాలయము ఆవరణలో దహనము చేయడము జరిగిందని తెలిపారు.

## 25న ద్వారకాతిరుమలకు మంత్రి తానేటి వనిత రాక



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జిగా నియమితులయ్యాక తొలిసారిగా ఈనెల 25వ తేదీన ద్వారకాతిరుమలకు విచ్చేయు నున్న రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనితకు ఘన స్వాగతం పలికేందుకు ఆ పార్టీ మండల శ్రేణులు సన్నద్ధమవుతున్నారు. స్థానిక కాపు కళ్యాణ మండప ఆవరణలో పార్టీ శ్రేణుల పరిచయ వేదిక, ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లను చేయాలని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు నిర్ణయించారు. అందుకు చురుకుగా ఏర్పాటులను చేస్తున్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**ముసునూరు,మేజర్‌న్యూస్:** మండలంలో గుడిపాడు, చెక్కపల్లి, గ్రామాలలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజును టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘు ఆధ్వర్యంలో గుడిపాడులో కేక్ కట్ చేసిన నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గద్దె రఘు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతొందని, నోరు మెదపడానికి కూడా భయపడే రోజుల్లో మన యువ నాయకుడు ఇలాంటి సమయంలో నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేపట్టి ప్రజల సమస్యలను తెలుకోవాలని, వారందరికీ నేనున్నానంటూ భరోసా ఇస్తూ పార్టీకి నూతన ఉత్తేజాన్ని కల్పించారన్నారు. మన లోకేష్ సేవలు ఎప్పటికీ మర్చిపోలేని రాబోయే రోజుల్లో పార్టీకి దశ దిశ నారా లోకేష్ నే అనటంలో సందేహంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో చెక్కపల్లి, గుడిపాడు టిడిపి నాయకులు తుమ్మల జగన్ మోహనరావు,కూచిపూడి దేవేంద్ర, కంచర్ల సత్యనారాయణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన ఎన్నికల నిర్వహణకు కృషి

## -వీడియో కాన్ఫరెన్స్‌లో భారత ఎన్నికల కమిషన్ డైరెక్టర్లు



**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఎన్నికల నిర్బంధ నిర్వహణ వ్యవస్థను సమర్థంగా వినియోగించుకొని స్వచ్ఛమైన ఎన్నికల నిర్వహణకు అధికారులు కృషి చేయాలని భారత ఎన్నికల కమిషన్ డైరెక్టర్లు సతీష్ పతారియా, పంకజ్ లు తెలిపారు. మంగళవారం వివిధ రాష్ట్రాలలోని ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, నోడల్ అధికారులకు భారత ఎన్నికల కమిషన్ కర్ణాటక నుంచి వీక్షణ సమావేశం ద్వారా ప్రత్యేక శిక్షణ నిర్వహించింది. ఈ సందర్భంగా సతీష్ పతారియా మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు ప్రేరేపిత రహితంగా ఉండాలని అన్నారు. నిశిత పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. భారత ఎన్నికల సంఘం నిరంతర ప్రయత్నాలలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎన్నికల నిర్బంధ నిర్వహణ వ్యవస్థ (ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్–ఈఎస్ఎంఎస్) ను భారత ఎన్నికల సంఘం రూపొందించిందన్నారు.యాప్ అమలు తీరుపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఇఎస్ఎంఎస్ అనేది బహుళ నిరోధం కోసం ఇతర సంబంధిత ఏజెన్సీలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను అడ్డగించడం ద్వారా సమాచారాన్ని త్వరితగతిన పంచుకోవడానికి వీలవుతుందన్నారు. ఎన్నికల వ్యయ పర్యవేక్షణ ప్రక్రియలో పాలుపంచుకున్న బహుళ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో సీఈవో, డీఈవో స్థాయిలో ఇఎస్ఎంఎస్ సులభమైన సమన్వయాన్ని అందిస్తుందన్నారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్, సెబ్ ఏఎస్పీ ఎటీవీ రవికుమార్, జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, ఈఆర్ఓలు, ఎన్నికల నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం బీసీలకి ద్రోహం చేసింది

### జయహో బీసీలో నేతల నినాదాలు



**పెంటపాడు,మేజర్‌న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం బీసీ ప్రజలకి చేస్తున్న ద్రోహం, అన్యాయాన్ని ప్రజలకి తెలిసే విధంగా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారాచంద్రబాబు నాయుడుగారిఆదేశాలమేరకు తాడేపల్లిగూడెం నియోజక వర్గం ఇంచార్జ్ వలవల మల్లిఖార్జున రావు ఆధ్వర్యంలో పెంటపాడు మండలం అధ్యక్షులు శ్రీ కిలపర్తి వెంకట్రావు అధ్యక్షతన పెంటపాడు మండలం పెంటపాడు గ్రామంలో జయహో బీసీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ MLC అంగర రామ్మోహన్, తాడేపల్లిగూడెం నియోజకవర్గం అబ్జర్వర్ చిట్టిబాబు, టీడీపి జిల్లా బీసీ అధ్యక్షులు గౌరీ నాయుడు, రావడం జరిగింది. ఈ కార్యక్రమం లో పెంటపాడు గ్రామం, జట్లపాలెం గ్రామం చెందిన వైసీపీ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీ లోకి సుమారు 50 మంది జాయిన్ అవ్వడం జరిగినది కార్యక్రమం అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్, వస్త్ర దానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం, పెంటపాడు మండలం బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# యువతకు బంగారు భవిష్యత్తు అందించడం లోకేష్‌కే సాధ్యం



**ఏలూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో యువతకు బంగారు భవిష్యత్ అందించడం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కే సాధ్యమని ప్రభుత్వ మాజీ విప్ చింతమనేని ప్రభాకర్, ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి స్పష్టం చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఏలూరులో భారీ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ మాజీ విప్ చింతమనేని ప్రభాకర్, ఏలూరు అసెంబ్లీ ఇన్చార్జి బడేటి చంటి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత అమీనాపేటలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి భారీ కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

అనంతరం ఫైర్ స్టేషన్ సెంటర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి చింతమనేని ప్రభాకర్, బడేటి చంటి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేక్ ను వారు కట్ చేసి, పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మాజీ విప్ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను తన యువగళం పాదయాత్ర ద్వారా తెలుసుకున్న నారా లోకేష్ భవిష్యత్ లో వాటి అన్నింటికీ సరైన పరిష్కారం చూపెడతారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో యువనేత నారా లోకేష్ ఆధ్వర్యంలో టీడీపీ ఘన విజయం సాధించడం తధ్యమని పేర్కొన్నారు. టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి మాట్లాడుతూ యువగళం ద్వారా తన సత్తా ఏంటో చూపిన యువనేత నారా లోకేష్ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయంలో కీలకపాత్ర పోషించనున్నారని చెప్పారు.

ప్రధానంగా భవిష్యత్ లో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు నారా లోకేష్ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మరడాని రంగారావు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ, పార్టీ కార్యాలయ కార్యదర్శి పాలి ప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం, ఏఎంసీ మాజీ ఛైర్మన్ పూజారి నిరంజన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్, నాయకులు దాకారపు రాజేశ్వరరావు, ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం జనసేన ప్రభుత్వం



మొగల్తూరు, మేజర్‌న్యూస్ రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు, ఆ పార్టీ యువ నాయకుడు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మిడి నాయకర్లు వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మొగల్తూరులో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ విధానాలతో ప్రజలు విసిగిపోయారని, అభివృద్ధి లేక, ఉపాధి అవకాశాలు కరువై ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని అన్నారు. మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నరసాపురం నియోజకవర్గంలో కానరాని అభివృద్ధి
## మాజీ ఎమ్మెల్యే బండారు

చీఫ్ విప్ పదవి కోసం జిల్లా కేంద్రంను అమ్మేశారు
3,200 కోట్లతో అభివృద్ధి పనులు అంటూ ప్రజలను దగా





**నరసాపురం, మేజర్‌న్యూస్ :**ప్రజలకు సీఎం, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు చేసిన అభివృద్ధి పేరుతో చేసే మోసాలకు న్యాయం చేయాలంటూ మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మంగళవారం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్‌రాజు అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని చెవిలో పువ్వులు పెట్టుకుని వినూత్న నిరసన చేశారు.ఈ సందర్భంగా మాధవ నాయుడు మాట్లాడుతూ నరసాపురంలో అభివృద్ధికన్నాఅవినీతి ముందంజలో ఉందని అన్నారు. ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ప్రధానంగా మూడు హామీలు ఇచ్చారని అన్నారు. మొదటి హామీ జిల్లా కేంద్రం దాన్ని ఎమ్మెల్యే తన చీఫ్ విప్ పదవి కోసం అమ్మేసుకున్నారని అన్నారు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి భీమవరం ఎమ్మెల్యే నాకు మంత్రి పదవి వద్దు జిల్లా కేంద్రం కావాలని అడిగారని ఆయన బహిరంగ సభలో చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రెండోవది నరసాపురం కి మెడికల్ కాలేజీ మంజూరు అయ్యిందని ఆర్భాటాలు చేసి పాలకొల్లు తరలించారని అన్నారు. మూడో హామీ సీఎం జగన్ ను నియోజకవర్గం తీసుకు వచ్చి జిల్లా కేంద్రం, మెడికల్ కంటే గొప్ప అభివృద్ధి పనులు అని చెప్పి నవంబర్ 2022 లో రూ. 3,200 కోట్లు అభివృద్ధి పనులకు బటన్ నొక్కి శంకుస్థాపన చేశారని అన్నారు. పనులు 3 నెలల్లో పనులు పెడదామని చెప్పిన ఎమ్మెల్యే 14 నెలలు గడిచినా పని మొదలు కాలేదని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తాగునీరు, మొల్లపర్రు రెగ్యులేటర్, పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వియర్ ఛానల్, శేషావతారం కాలువ ఆధునీకరణ పనులను, ఫిషింగ్ హార్బర్, ఆక్వా యూనివర్సిటీ శంకుస్థాపన చేసిన పనులు ప్రారంభించలేదని తెలియజేస్తూ సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశామని ఆయన తెలిపారు.వసిష్ఠ వారధి పనులుఆపటం కోసం మీకు మీరే కోర్టులకు వెళ్లి దాన్ని ప్రతిపక్షాలపై రుద్దుతున్నారని అన్నారు. ప్రజలను ఏమార్చడం తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. ఎమ్మెల్యే ప్రసాద్ రాజు నియోజకవర్గానికి వేల కోట్లతో అభివృద్ధి ఏం చేశారో ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ నాలుగున్నర ఏళ్ళల్లో చేసిన అభివృద్ధి పై ప్రజల తరపున బహిరంగ చర్చకు తాను సిద్ధమని, ఎమ్మెల్యే సిద్ధమా అని సవాల్ విసిరారు.

## బొర్రంపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని వైద్యాధికారి డాక్టర్ ఆంజనేయులు తెలిపారు. బొర్రంపాలెం సచివాలయం1లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం మంగళవారం నిర్వహించబడింది.ఈ సందర్భంగా డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ వైద్య శిబిరంలో 400 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
బుధవారం
24 జనవరి 2024


# జాయినింగ్ రిపోర్టులు ఇవ్వడానికి వచ్చిన అంగన్వాడిలు



పెనుమంట్ర, మేజర్ న్యూస్ : పెనుమంట్ర ప్రాజెక్ట్ పరిధిలోని పెనుమంట్ర ,పెనుగొండ, ఆచంట అంగన్వాడి సిబ్బంది రాష్ట్ర స్థాయిలో తమ కోరికలు తీర్చాలంటూ 42 రోజులు మొండిపట్టు పట్టి పెనుమంట్ర సెక్టార్ ప్రాజెక్టు అధికారిని అంగర కృష్ణకుమారి కి మంగళవారం పెద్ద ఎత్తున తమ జాయినింగ్ రిపోర్టులు ఇవ్వడానికి అంగన్వాడి సిబ్బంది తరలివచ్చరు, బ్రాహ్మణ చెరువు తహాసిల్దార్ కార్యాలయం వద్ద కొనసాగించిన, సుదీర్ఘంగా సాగిన అంగన్వాడీ సిబ్బంది నిరవధిక సమ్మెకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకొని సచివాలయ సిబ్బందినీ కేటాయించడంతో, చర్యలకు ఉపక్రమించడం, త్వరలో క్రొత్త అంగన్వాడి సిబ్బంది నియామకం కొరకు భర్తీ చేస్తారని సమాచారం రావడంతో ఎట్టకేలకు తలొగ్గి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు సంతృప్తి చెంది స్వచ్ఛంద సమ్మె విరమణ చేసారు.

# రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం జనసేన ప్రభుత్వం

**మొగల్తూరు, మేజర్ న్యూస్ :**రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు, ఆ పార్టీ యువ నాయకుడు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మిడి నాయకర్లు వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మొగల్తూరులో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ విధానాలతో ప్రజలు విసిగిపోయారని, అభివృద్ధి లేక, ఉపాధి అవకాశాలు కరువై ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని అన్నారు. మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రేరేపిత రహిత ఎన్నికల కోసం ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్



**ఏలూరు,మేజర్ న్యూస్ :**ప్రేరేపిత రహిత ఎన్నికలకోసం పర్యవేక్షణను మెరుగుపరిచేందుకు భారత ఎన్నికల సంఘం ఎలక్షన్‌సీజర్‌మేనేజ్మెంట్‌సిస్టమ్ ప్రవేశపెట్టిం దని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ యాప్ నిర్వహణ తీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఏలూరు జిల్లా కలెక్టరేట్ ఎన్ఐసి నుంచి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, పోలీస్, రవాణా, ఎక్సైజ్, అటవీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్బంగా ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ యాప్ లో పొందుపరిచిన వివిధ అంశాలను ఈసిఐ ఐటి విభాగం అధికారులు వివరించారు. గత ఏడాది దేశంలో 5 అసెంబ్లీ ఎన్నికల కోసం ఈ విధానాన్ని వినియోగించడం జరిగింది. ఈ విధానం అనేక రకాల రాష్ట్ర, కేంద్ర ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల ద్వారా ఫీల్డు నుంచి వచ్చే సీజర్లపై నిజసమయ నవీకరణకోసం ఒక సాంకేతిక వేదికగా నిలిచింది. వి.సి. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల వేళ అక్రమంగా తరలించే నగదు, మద్యం, డ్రగ్స్, ఉచిత బహుమతులు, విలువైన వస్తువులను సీజ్ చేసేందుకు ఈఎస్ఎంఎస్ సిస్టమ్ యాప్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఎన్నికల నేపధ్యంలో నగదు, మద్యం, మాదరద్రవ్యాలు, ఇతర విలువైన వస్తువులు పట్టుబడినప్పుడల్లా స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు యాప్ లోకి సమాచారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు.అధికవిలువైన లావాదేవీల కదలికలపై నిఘా ఉంచేందుకు కూడాపలురకాల అంశాలు పొందుపర్చారన్నారు.ఈఎస్ఎంఎస్ సిస్టమ్‌యాప్‌సంబంధిత ఎన్ఫోర్స్మెంట్ విభాగల అధికారులుపూర్తిఅవగాహన కలిగివుండాలన్నారు.

సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ ఎం.జె.వి. భాస్కరరావు, స్పెషల్ ఎన్ఫోర్మెంట్ బ్యూరో జెడి ఎన్ సూర్యచంద్రరావు, వాణిజ్య పన్నులశాఖ జాయింట్ కమీషనర్ డి. శ్రీలక్ష్మి, డిప్యూటి కమీషనర్ డి.రామబాబు,డిఎఫ్ఓఎం. హిమశైలజ, ఉప రవాణా కమీషనరు ఎస్. శాంతకుమారి, జిల్లా ఎక్సైజ్ అధికారి డా. ఆర్.ఎస్. కుమరేశ్వరన్, ఎల్ డిఎం డి నీలాద్రి, జిల్లా ఇన్ఫర్మెటిక్ ఆఫీసరు జివిఎస్ఆర్ శర్మ, కలెక్టరేట్ ఏవో రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడు నియోజకవర్గంలో 2లక్షల 37 వేల 139 మంది ఓటర్లు



నూజివీడు,మేజర్ న్యూస్:నూజివీడు నియోజకవర్గంలో 237139 మంది ఓటర్లు ఉన్నట్లు నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు ఓటర్ లిస్టుల తుది జాబితాపై మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాజకీయపక్షాలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 1,17,398 మంది పురుష ఓటర్లు, 1,19,730 మంది మహిళా ఓటర్లు, 11 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. 5552 మంది యువత కొత్తగా ఓటు నమోదు చేసుకున్నారు అని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందు వరకు చేర్పులు తొలగింపులకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 25వ తేదీన నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా ప్రతి పోలింగ్ స్టేషన్ దగ్గర పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఉంగుటూరు నియోజకవర్గంలో 2,05,334 మంది ఓటర్లు



**నిడమర్రు,మేజర్ న్యూస్ :**ఉంగుటూరు నియోజకవర్గంలో గల 214 పోలింగ్ కేంద్రాల నందు తుది ఓటర్ల జాబిత ప్రచురణ చేయుట జరిగినదని, తుది ఓటర్ల జాబిత నందు సవరణలు, అభ్యంతరాలు తెలియజేయవలసినదిగా రాజకీయపక్షాల ప్రతినిధులను కోరడమైనదని ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్కె ఖాజావలి తెలిపారు. మంగళవారం నిడమర్రు మండలంలోతహశీల్దారు కార్యాలయములో ఉంగుటూరు నియోజకవర్గ స్థాయి అన్ని రాజకీయ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గములోని 4 మండలాల తహశీల్దారులు, ఎంపిడివోలతో ఉంగుటూరు ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఏలూరు రెవిన్యూ డివిజినల్ అధికారి ఎన్ ఎస్ కె ఖాజావలి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గంలో గల 214 పోలింగ్ కేంద్రాల నందు తుది ఓటర్ల జాబిత ప్రచురణ చేయుట జరిగినదని, తుది ఓటర్ల జాబిత నందు సవరణలు,అభ్యంతరాలు తెలియజేయ వలసినదిగా కోరుచూ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. సమావేశములో ఉంగుటూరు నియోజకవర్గ తుది ఓటర్ల జాబితాలో 1,01,152, మంది పురుషులు 1,04,177 మంది స్త్రీలు ట్రాన్స్ జెండర్ 5 మంది మొత్తం 2,05,334 కలరని,197 మంది సర్వీసు ఓటర్లు కలరని తెలియజేసారు. అనంతరం నిడమర్రు గ్రామములో గల పోలింగ్ కేంద్రములను తనిఖీ చేసి బిఎల్వో లు,బిఎల్ఏ లతో ఓటర్ల జాబితా గురించి చర్చించారు.

## నిజాయితీని చాటుకున్న చిన్న వెంకన్న ఆలయ ఉద్యోగస్తులు



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న ఆలయానికి భక్తిశ్రద్ధలతో దేశంలోని పలు ప్రాంతాల నుండి భక్తులు స్వామివారి సన్నిధికి వస్తుంటారు. ఈ క్రమంలో దుబాయ్ కి చెందిన శ్రావ్య మంగళవారం ఉదయం స్వామివారి దర్శనార్థం విచ్చేశారు. అయితే తనతో తెచ్చుకున్న సుమారు లక్షల పైబడిన సెల్ ఫోను పోగొట్టుకోవడంతో అది దేవస్థానం సిబ్బందికి దొరికినది వివరాలను సేకరించి శ్రావ్య ఫోన్ గా గుర్తించి ఆమెకు అప్పగించారు.పలువురు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## యువగళం రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది

**: యువ నాయకుడు పితాని వెంకట్**

**పెనుగొండలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు**



**పెనుగొండ, మేజర్‌న్యూస్:** స్థానిక గోంగూర తూమ్ సెంటర్ రాజీవ్ గాంధీ చౌక్ వద్ద టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం టీడీపీ కార్యకర్తలు, తెలుగు యువత,నారా లోకేష్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. పెనుగొండ మండల తెలుగు యువత ఆధ్వర్యంలో మాజీ మంత్రి పితాని తనయుడు పితాని వెంకట్ భారీ కేకును కోసి నారా లోకేష్ కు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పితాని వెంకట్ మాట్లాడుతూ యువగళం పేరుతో ఆయన చేసిన సుదీర్ఘ పాదయాత్ర, రాష్ట్ర రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. జగన్మోహన్ రెడ్డి యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు రకరకాల కుట్రలు చేశారని, అయినా వాటన్నిటినీ అధిగమించి నారా లోకేష్ దిగ్విజయంగా పూర్తి చేశారని అన్నారు. ఆ సందర్భంలో ప్రజలకు దగ్గరగా వెళ్లి వారి సమస్యలను, బాధలను తెలుసుకోవడంతో పాటు, ఆయన ఇచ్చిన భరోసా ప్రజల్లో కొండంత ధైర్యాన్ని నింపిందని వెంకట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ నక్క శ్యామల సోని శాస్త్రి, కటికరెడ్డి నానాజీ, వేంద్ర రాము,రొక్కాల సురేష్,మండా ప్రసాద్ మద్దింశెట్టి వెంకటేష్, కట్టా గణేష్,రామోజీ కృష్ణ కిషోర్ , పోప్పొప్పుల బుజ్జి,చలుమూరి చంద్రశేఖర్, శ్రీను,బండారు నాయుడు, పులుగోరు రవి, చిట్టూరి విన్ను, నవీన్, కౌరు శ్రీను,చవకా మణింద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణ పనులు పరిశీలించిన నాయుడు



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని ఎల్ బి చర్ల గ్రామంలో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ పార్వతి సోమేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను ఆ గ్రామ ప్రజలతో కలిసి, తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ యువ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**భీమవరం,మేజర్ న్యూస్:** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని భీమవరం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు ఆధ్వర్యంలో టిడిపి జనసేన నాయకులు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ టిడిపి జనసేన అధ్యక్షులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, చెనమల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అతి చిన్న వయసులోనే వచ్చిన పదవులను బాధ్యతాయుతంగా సద్వినియోగం చేసుకున్నారని భారతదేశంలోనే ఏరాజకీయ నాయకుడు నిర్వహించలేని యువగళం పాదయాత్రను నిర్వహించి వైసీపీ అరాచక ప్రభుత్వ అవనీతిని ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి నవశకానికి నాంది పలికారని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ నారా లోకేష్ విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించి ప్రపంచ బ్యాంకులో ఉద్యోగం నిర్వహించి తెలుగుదేశంపార్టీలో బాధ్యతాయుతమైన పదవులు నిర్వహిస్తూ ఎమ్మెల్సీగా పంచాయితీరాజ్ గ్రామీణ ,ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో వేల కిలోమీటర్ల సిమెంటు రోడ్లను నిర్మించి ఐటి పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి అందరి హృదయాలలో నిలిచారని ప్రశంసించారు. జనసేన నాయకులు బండారు శ్రావణి, టిడిపి నాయకులు మెరగాని నారాయణమ్మ,మాదాసు కనకదుర్గ, సయ్యద్ నసీమా బేగం,ఎండి షబీనా, గంధం రాధ, ఎద్దు యేసు పాదం, గునుపూటి తిరుపాల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గౌతమ్ బుద్ధ ప్రచార ట్రస్ట్‌చే కైకలూరు ప్రాంతానికి రెండు అవార్డ్‌లు





**– జక్కుల విజయ్ కుమార్, బొడ్డు నోబుల్‌కు పలువురు అభినందనలు**

కైకలూరు, మేజర్ న్యూస్: ఏలూరులో గౌతమ బుద్ధ ప్రచార ట్రస్ట్ వారు తృతీయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పలు సేవా కార్యక్రమాలు చేసేవాళ్లను గుర్తించి ఆయా కార్యక్రమాలను బట్టి అవార్డులు కేటాయించినారు. దీనిలో భాగంగా కైకలూరు మండలం రాచపట్నం గ్రామానికి చెందిన జక్కుల విజయ్ కుమార్..స్కూల్లో చదువుకునే విద్యార్థులకు గాని, కళాశాలలో చదువుకునే వారికి గాని చదువు నిమిత్తం అవసరమయ్యే బుక్స్ అందించటమే కాకుండా మరి కొంతమందికి ఫీజు చెల్లించడం గ్రామాల్లో నివసించే బడుగు బలహీన వర్గాలవారు ఆపదలో ఉన్నామని తెలియజేస్తే స్వయంగా అక్కడికి వెళ్లి వాళ్లని ఆదుకోవడంలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగినది ఆ సేవలను గుర్తించి గౌతమ బుద్ధ ప్రచార ట్రస్ట్ వారు విజయ్ కుమార్ కు శాలువా కప్పి పూలదండలతో సత్కరించి, యువరత్న అవార్డు ఇచ్చినారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను.ఈ అవార్డు ఇచ్చి సత్కరించిన చాగంటి సంజీవ్ ఐ ఆర్ ఎస్ రిటైర్డ్ ఎక్స్ ఇన్కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ .ఫార్మర్ డైరెక్టర్ ఏపీ ఎస్ ఎస్ ఎస్ ఆచార్య, దోమతోటి అబ్రహంకి.గౌతమ బుద్ధ ప్రచార ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ చైర్మన్ ఎం ఇస్సాకు .హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగ సేవా జగన్ బాబురావు, ఏసు పోగు దానియేల్, తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొడ్డు నోబుల్ ఏలూరు గౌతం బుద్ధ వారి తృతీయ అవార్డుల ప్రధానోత్సవంలో పలు సేవా కార్యక్రమాలు చేసిన వారిని గుర్తించి ఆయా కార్యక్రమాలను బట్టి అవార్డుల ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో కైకలూరు గ్రామానికి చెందిన రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వైసిపి నాయకులు బొడ్డు నోబుల్ ఈయన ఎన్నో సేవ కార్యక్రమాలు చేయటమే కాకుండా ఇళ్ల స్థలాలు లేని పేదవారికి ఇళ్ల స్థలాలు ఇప్పించడం చదువుకుంటున్న విద్యార్థులకు ఫీజులు కట్టలేని వాళ్లకి ఫీజులు కట్టడం అలాగే రామాలయాలకు చర్చిలకు నిర్మాణానికి సంబంధించి ఆర్థిక సాయం అందించటంలో ముందుంటారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ఇలా చెప్పుకుంటూ వెళితే ఆయన చేసిన సేవా కార్యక్రమాలు చాలానే ఉన్నాయి. ఆయన సేవలను గుర్తించిన గౌతమ్ బుద్ధ చారిటబుల్ ట్రస్ట్ వారు శాలువాలు కప్పి పూలదండలతో సత్కరించి జై భీమ్ రత్న అవార్డులను అందించారు. నోబుల్ మాట్లాడుతూ ఈ అవార్డు పొందటం నా అదృష్టంగా భావిస్తున్నాను నన్ను సత్కరించి ఈ అవార్డులను ఇచ్చిన చాగంటి సంజీవ్, ఆచార్య, దోమ తోటి అబ్రహం, గౌతమ్ బుద్ధ ప్రచార ట్రస్ట్ మేనేజింగ్ చైర్మన్ ఎం ఇస్సాకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు సారథ్యం**



**కలిదిండి,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ గళం రథసారధి నారా లోకేష్ 41 వ. జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంద్రాజుశ్రీనివాసరావు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి దుర్మార్గ పరి పాలన ప్రజా వ్యతిరేక విధానాలపై చిత్తూరు జిల్లా నుండి విజయనగరం జిల్లా వరకు 226 రోజుల పాటు 3132 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ఈ రాష్ట్రంలో బీసీలు ఎస్సీలు ఎస్టీలు మైనార్టీలు ముఖ్యంగా రైతులు పడుతున్న ఇబ్బందులు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన యువ నాయకుడు నారా లోకేష్ అని తెలిపారు. అలాగే నారా లోకేష్ సంపూర్ణ ఆయుష్‌తోఆరోగ్యంగాఉండాలని భవిష్యత్తు లో ప్రజలకు ఉపయోగపడే మరిన్నిఉన్నతపదవులు అలంకరించాల ని కోరారు ,ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ చక్రవర్తి ,మాజీ డిసి వైస్ చైర్మన్ నాగేడి వీరబ్రహ్మం, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బల్ల రాజు, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోపనాతి వెంకటేశ్వరరావు, పంచాయితీ ఉపసర్పంచ్ కోకా తాతయ్య, తిరుమలశెట్టి ఈశ్వర పరశురాముడు, తిరుమని పాండురంగారావు, నల్లమోతు వెంకటేశ్వరరావు, నడకుడితి నాగరాజు, తిరుమణి గోపాలకృష్ణ,వాతాడిసత్యనారాయణ,తిరుమలశెట్టి వెంకటేశ్వంరావు, మోకా వెంకటరమణ, కోపనాతి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# ధూళిపాళ్ల నరేంద్ర బహిరంగ క్షమాపణ చెప్పాలి



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా సామాజిక న్యాయం కోసం విజయవాడలో నూతనంగా నిర్మించి ప్రారంభించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చి వేస్తా మనీ తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం జీలుగుమిల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళితులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన రాజ్యాంగం కల్పించిన హక్కులతో పదవులు పొందుతున్న ధూళిపాళ్ల నరేంద్ర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని ఆరోపించారు. తెలుగుదేశం నాయకత్వం దీనికి బాధ్యత వహించి బహిరంగ క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ధూళిపాల నరేంద్ర మాటలను తెలుగుదేశం నాయకులు ఖండించకపోవడం ఆ పార్టీ పెద్దలకు దళితులపై ఉన్న చిన్నచూపు అర్థమవుతుందని అన్నారు. నరేంద్ర బహిరంగ క్షమాపణలు చెప్పకపోతే రానున్న ఎన్నికల్లో దళితుల తడాఖా చూపిస్తామని హెచ్చరించారు. అనంతరం జీలుగుమిల్లి సర్కిల్ కార్యాలయంలో ధూళిపాళ్ల నరేంద్ర పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బొంతు రవితేజ, జీలుగుమిల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొంతు రామారావు, నియోజకవర్గ ఎస్సీ నాయకులు చాపల లక్ష్మణరావు ,అంబేద్కర్ యూత్ సభ్యులు దేవా లక్ష్మణరావు, వాసా బత్తుల రమణమూర్తి ,సిద్దేశి వెంకటేశ్వరరావు ,పో నూకుమాటిసాయి, బొంతు రాంబాబు ,కేశవ్ గౌడ్, కూరపాటి భీమరాజు ,గోపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగుల వివరాలు అందించాలి

**–సంబంధిత శాఖాధిపతులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి సచివాలయ ఉద్యోగుల శాఖాధిపతులతో మంగళవారం సమావేశమై సచివాలయ ఉద్యోగులను రేష్నలైజేషన్ ప్రక్రియలో సర్దుబాటుపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సిబ్బంది కొరత ఉన్న సచివాలయాలకు ఇతర సచివాలయాల నుండి సిబ్బందిని రేష్నలైజేషన్ ప్రక్రియపైపని సర్దుబాటుకునియమించాలన్నారు. ఇందుకు సచివాలయాల వారిగా ఆయా శాఖాధిపతులు సిబ్బంది వివరాలను వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వార్డు సచివాలయాల్లో సిబ్బంది వివరాలను ఆయా మున్సిపల్‌కమిషనర్లు,గ్రామ సచివాలయాల సిబ్బంది వివరాలను ఆయా శాఖాధిపతులు వెంటనే జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారికి అందజేయాలని తెలిపారు.పని సర్దుబాటులో బాగంగా సచివాలయం సిబ్బందిని ఆ మండలానికి దగ్గరలో వున్న మండలంలో నియమించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు,డిపిఓ జీవీకే మల్లికార్జునరావు,డిఏఓ జెడ్.వెంకటేశ్వంరావు,డిఎంహెచ్ఓ డి.మహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ కె.శ్యామల, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, పిఆర్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, ఉద్యానవన శాఖ అధికారి ఏ.దుర్గేష్, పశుసంవర్ధక శాఖ అధికారి కె.మురళీకృష్ణ, మత్స్యశాఖ అధికారి అర్‌విఎస్ ప్రసాద్, పాల్గొన్నారు.

## జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు

**– డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్**



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో ప్రతి ఇంటికి జల్ జీవన్ మిషన్ ద్వారా స్వచమైన త్రాగునీరు అందించడానికి అన్ని చర్యలు చేపడుతున్నామని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో హర్ ఘర్ జల్ సంబంధించి గ్రామ సభలు జరుపని సర్పంచులు, పంచాయతీ కార్యదర్సులతో డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్, యస్.ఈ గ్రామీణ త్రాగునీరు సరఫరా యస్. వి. వి సత్యనారాయణ కలెక్టరేట్ గౌతమీ సమావేశం మందిరంలో సమీక్ష నిర్వహించారు. సందర్బంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ హర్ ఘర్ జల్ పథకంలో భాగంగా జిల్లాలో 4 లక్షల 80 వేల ఇళ్లకు గాను 4 లక్షల 7 వేల ఇల్లుకు కుళాయి కనెక్షన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. 455 కోట్లతో 1784 పనులు మంజూరు అయితే 665 పనులు పూర్తి అయ్యాయని, 624 పనులు ప్రగతిలో ఉన్నాయని, 495 పనులు కమ్యూనిటీ ద్వారా చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. జల్ జీవన్ మిషన్ అమలులో 85 శాతం పనులు పూర్తి చేసి జిల్లా ప్రగతి పథంలో ఉందని, 273 గ్రామాలను లక్ష్యంగా పెట్టుకొని హర్ ఘర్ జల్ గ్రామాలుగా డిక్లేర్ చేయవలసి ఉంటే ఇప్పటికే 258 గ్రామాలను డిక్లేర్ చేశామని మిగిలిన 17 గ్రామాలను ఈ నెల జనవరి 27 నాటికీ డిక్లేర్ చేసి లక్ష్యం పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్సులు, వాయిన్స్ సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, నవాజ్ హాజరయ్యారు.

## బీసీల అభ్యున్నతికి కృషి చేసింది టిడిపి

**– సీనియర్ టిడిపి నాయకులు వీరమల్లు నరసింహారావు**



**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ :** బీసీల అభ్యున్నతికి పాటుపడింది తెలుగుదేశం పార్టీ అని మాజీ ఎంపీపీ టిడిపి సీనియర్ నాయకులు వీరమల్లు నరసింహారావు పేర్కొన్నారు. మండలంలోని వడాలి గ్రామంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకల్లో జయహో బిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పుట్టినరోజు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక , స్థితిగతులను పట్టించుకోలేదన్నారు. ఎన్టీఆర్ బీసీలకు 24 శాతం రిజర్వేషన్ కల్పించగాంచగా చంద్రబాబు నాయుడు 36 శాతంకు పొడిగించి కొనసాగించారన్నారు.

వైయస్ జగన్మోహన్ రెడ్డి 24 శాతానికి తగ్గించడంతో ప్రజాప్రతినిధుల పదవులు బీసీలు కోల్పోయారన్నారు. 18 వేల పదవులు తగ్గించి బీసీలకు వెన్నుపోటు పొడిచారన్నారు. ఉద్యోగులు , విద్యార్థులు, రైతులు, తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు , టిడిపి నేతలు కొనగళ్ళ బుల్లియ్య , కొత్త నాగేంద్రబాబు , బొమ్మన బోయిన విజయలక్ష్మి నేటి వైసిపి విధానాలపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరమల్లు వెంకట సత్యనారాయణ , కొడాలి వినోద్ , వెంకటరాజు , జనసేన నాయకులు బి వి రావు , చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరి, బొర్రా చలమయ్య, చలసాని జగన్మోహ న్రావు, దావు నాగరాజు, బొంగు రవినాయకులు, పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
బుధవారం
24 జనవరి 2024



# అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా దీపోత్సవం



పెనుమంట్ర, మేజర్ న్యూస్ :మండలంలోని మార్టేరు గ్రామంలో జెడ్ వంతెన దగ్గర వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో అయోధ్యలో సోమవారం బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా రెండు వేల దీపాలతో దీపోత్సవం జరిగింది. అనంతరం శ్రీరాముడు సీతమ్మ దంపతులకు ఉయ్యాల సేవ జరిగింది. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మూడు వందల మంది భక్తులు పాల్గొన్నారు. పురోహితులు శ్రీనివాసులు విజయ గోపాల చార్యులు, దాత విజయ క్యాటరింగ్ యాజమాని కర్రి అచుతా రామా రెడ్డి స్వామి వారి పవళింపు సేవ ఘన%శ%గ నిర్వహించారు కార్యక్రమం అనంతరం స్వామి వారి దర్శనము, ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరిగినందుకు కమిటీ సభ్యులు కు, దాతలకు, భక్తులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# రహదారి భద్రతా నియమాలు పాటించండి



ఏలూరు కార్పొరేషన్,మేజర్‌న్యూస్: వాహనదారులు రోడ్డుమీద వాహనం నడిపేటప్పుడు నియమాలు పాటించాలని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కె.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు. రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ఉప రవాణా కమిషనర్ శాంతకుమారి వారి ఆదేశాలతో మంగళవారం స్థానిక ఎన్నార్ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కె.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాల నుంచి కాపాడుకోవాలని, ప్రమాదాల నివారణకు ప్రతి యొక్క పౌరుడు తమ వంతు బాధ్యతతో వ్యవహరించి ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్స్ జి.ప్రసాద్, జి.స్వామి, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏళ్ల తరబడి పోరాడుతున్నా దళితులకు జరగని న్యాయం

**దోసపాడు చేపల చెరువు వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న పేదలు**



**దెందులూరు, మేజర్ న్యూస్ :**దెందులూరు నియోజకవర్గం దోసపాడు చేపల చెరువు వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. పేదల భూములు పేదలకే పంచాలి, దళిత, పేదలకు న్యాయం చేయాలి, రెవెన్యూ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరిని విడనాడాలంటూ పేదలు నినాదాలు చేశారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ పేదల భూములను బలవంతంగా భూస్వాములకు కట్టబెట్టే ప్రయత్నం రెవిన్యూ శాఖ అధికారులు చేస్తున్నారని విమర్శించారు. మంగళవారం నాడు మరోసారి చెరువు దగ్గరికి వెళ్తున్న దళితులు పేదలను పోలీసు అధికారులు నిలుపుదల చేశారు. పోలీసులకు పేదలకు మధ్య వాగ్వాదం జరిగి అనంతరం పేదలందరు ఐక్యంగా చెరువుల దగ్గరికి వెళ్లారు. ఏళ్ల తరబడి పోరాడుతున్న పేదల పట్ల అధికారులు తాత్సారం చేస్తున్నారని ఏద్దేవా చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్, రెవెన్యూ శాఖ అధికారుల భూస్వాములకు పేదలకు మధ్య రాయబారాలు నడపడం సిగ్గుచేటు అన్నారు. గత 15 నెలల నుండి పేదల మక్కువని దీక్షతో పోరాడుతుంటే రెవెన్యూ శాఖ అధికారులు న్యాయం చేయాల్సింది పోయి భూస్వాములు ఇచ్చే లంచాలు మింగి పేదలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులను అమాయకులను చేసి వారి జీవితాలతో రెవెన్యూ శాఖ అధికారులు ఆడుకుంటున్నారని మండిపడ్డారు. మరోపక్క జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దళితులను ఉద్ధరిస్తామని చెబుతుంటే వారికి సంబంధించిన భూములను భూస్వాములకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. 15 నెలల నుంచి పోరాడుతుంటే రెవిన్యూ శాఖ అధికారులకు జిల్లా కోర్టు పేదలకే భూములు పంచాలని ఆదేశాలు ఇస్తే నేటికీ భూస్వాముల నుండి ఒక్క ఎకరం భూమి కూడా జిల్లా రెవెన్యూ శాఖ అధికారులు స్వాధీనం చేసుకోపోవడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. జిల్లా అధికారులు పేదల పక్షానా! లేక భూస్వాముల పక్షానా! అనేది బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి జిల్లా రెవెన్యూ శాఖ అధికారులు వెంటనే పేదలకు భూములు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు రాబోయే కాలంలో జరిగే పరిణామాలకు మండల జిల్లా రెవెన్యూ శాఖ అధికారులదే బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పి ఆనంద్ రావు, నాగేంద్ర, సిహెచ్ మనీ మరియు భూ పోరాట నాయకులు కుమారి, యేసు మణి, మాణిక్యం, గంగాధర్, రవికుమార్, పవన్ లలిత తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ నమూనాల పరిశీలన



భీమవరం,మేజర్ న్యూస్ : స్థానిక ఆర్డిఓ కార్యాలయం లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములు,కంట్రోల్ రూములు నమూనాలను మంగళవారం పరిశీలించి పలు సూచనలు చేశారు.ఎన్నికలనిర్వహణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్డీవోను ఆదేశించారు. పేదలందరికీ ఇల్లు కార్యక్రమంకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన నూతన ఫార్మేట్ ద్వారా లబ్ధిదారులను హక్కుదారులుగా రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియను ఆయన పరిశీలించారు.రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో వీఆర్వోలు ఎక్జిక్యూటెంట్ గా వ్యవహరిస్తారని ఆయన అన్నారు. ఈ ప్రక్రియను క్షుణ్ణంగా ఆయన సమక్షంలో పరిశీలించి, తొలి రిజిస్ట్రేషన్ ను నిర్వహించి విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం రీసర్వేకి సంబంధించిన పది ఫార్మేట్‌ల అంశాల గురించి ఆర్డీవోను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే శ్రీనివాసులు రాజు, కార్యాలయం పరిపాలన అధికారి శివకృష్ణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుంచనపల్లి గ్రామంలో జనసేన పల్లెపోరు

**బొలిశెట్టికి ఘనంగా స్వాగతం పలికిన మహిళలు**



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామంలో రెండు రోజుల పల్లెపోరు అక్కడ ప్రజల మధ్యలో అట్టహాసంగా గురువారం తో ముగిసింది. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనువాస్ మాట్లాడుతూ కుంచనపల్లి గ్రామ ప్రజలు నన్ను ఆదరించినట్టు వచ్చే సార్వత్రిక ఎన్నికలో జనసేనాని ఆధరించి పవన్ కళ్యాణ్ నీ ఉమ్మడి సీఎం గా చేయాలని ఇక్కడ అసెంబ్లీ స్థానానికి నన్ను గెలిపించాలని కుంచనపల్లి ప్రజలను కోరారు. అంతే కాకుండా ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటిన మన తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేక పోవడం మన దురదృష్టం అని, ఈ కుంచనపల్లిగ్రామం లో డ్రైనేజీ వ్యవస్థ పై ఇక్కడ ప్రజలు గత నాలుగు సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే తో పోరాడిన ఎం లాభం లేకుండా పోయిందని జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే కుంచనపల్లి డ్రైనేజీ వ్యవస్థని బాగుపరుస్తానని ఇక్కడ ప్రజలతో బొలిశెట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం మండల అధ్యక్షులు అడపా ప్రసాద్,స్థానిక నాయకులు సోమ శంకర్, కోట శ్రీ రామ్, కొరుకులూరి వెంకట రెడ్డి, సుంకర దుర్గ ప్రసాద్, మేక బుల్లి వెంకన్న, మేక శ్రీనివాస్, పంచదార కొండ, పంచదార సురేష్, చీల్ల అబ్బు, తోట నరేష్, మధు శ్రీ నాయుడు మరియు జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# బంగారు గొలుసుల దొంగ అరెస్టు

**ఎస్ఐ చంటి బాబు వెల్లడి**



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల పరిధి తోటపల్లి మరియు శోభనాపురం గ్రామాలల్లో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఇద్దరు మహిళల మెడలో నాన్ తాడులు దొంగతనం చేసిన చిన్న ఆగిరిపల్లి గ్రామానికి చెందిన జువ్వనబోయిన రామకృష్ణను అరెస్టు చేసి, అతని వద్ద రెండు బంగారు నాను త్రాడులను( బరువు - 4 1/2 కాసులు,విలువ 2,25,000/-) స్వాధీన పరుచుకుని కొన్నట్లు ఎస్సై నంబూరి చంటి బాబు తెలిపారు , ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మంగళవారం ముద్దాయిని నూజివీడు కోర్టు నందు హాజరు పరచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 42 రోజుల అంగన్వాడి మహిళల సమ్మె చారిత్రాత్మకం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అంగన్వాడి కార్యకర్తలు సమ్మె విరమించిన నేపథ్యంలో రేపు, 24 తేదీన తలపెట్టిన బంద్ నిలిపి వేసినట్లు వామపక్ష నేతలు తెలిపారు.మంగళవారం ఉదయం స్థానిక స్ఫూర్తి భవన్ సిపిఐ జిల్లా కార్యాలయం నందు సిపిఎం,సిపిఐ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రవి, సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ రాష్ట్రంలో 42 రోజుల అంగన్వాడి మహిళల సమ్మె చారిత్రాత్మకం అన్నారు. సమ్మె ప్రారంభించిన నాటి నుండి ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు సోకజ్ నోటీసులు, టెర్మినేట్ లెటర్లు, ఎస్మా చట్టం ప్రయోగించడం, ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరించినప్పటికీ, అనేక ఇబ్బందులను సైతం ఎదుర్కొని రాష్ట్రంలో అంగన్వాడీ మహిళలు పోరాడి విజయం సాధించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి పట్టుదలకు పోయి 42 రోజులు ఆడపడుచులను , చివరకు పండుగ దినాలలో కూడా రోడ్లపైనే కూర్చోబెట్టిందని విమర్శించారు. నిన్న జగనన్నకు చెబుదాం విజయవాడ వెళ్తున్న అంగన్వాడీ కార్యకర్తల పట్ల దుర్మార్గంగా వ్యవహరించిన ప్రభుత్వ వైఖరిని ఖండించారు.అర్ధరాత్రి అంగన్వాడి యూనియన్లతో చర్చించి సమస్యను పరిష్కరించడానికి స్వాగతించారు.అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన మాట ప్రకారం జీతాలు పెంచాలని, అంగీకరించిన అన్ని డిమాండ్లు తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అంగన్వాడీల సమ్మె ఇతర ఉద్యోగ కార్మికులకు, స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కొనియాడారు. అంగన్వాడి యూనియన్లు సమ్మె విరమించిన నేపథ్యంలో వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు 24వ తేదీన తలపెట్టిన రాష్ట్ర బంద్ విరమిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సెక్రటరీ బండి వెంకటేశ్వరరావు, సిపిఎం నగర కార్యదర్శి పి కిషోర్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి బద్ద వెంకట్రావు, ఏఐటీయూసీ నాయకులు పి కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# శౌర్య దినోత్సవం....



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక జివిఎస్‌విఆర్‌యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల యందు సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ,ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులును ఉద్దేశించి మాట్లాడుతూ నేతలు ఎంతమంది ఉన్నా నేతాజీనీ మించిన నాయకుడు లేడని. నేతాజీ జయంతిని కేంద్ర ప్రభుత్వం వారు 2021న పరక్రమ దివాస్ గా (శౌర్య దినోత్సవం) ప్రకటించిందని. ఆల్ ఇండియా సివిల్ సర్వీసులో నాలుగో ర్యాంకు సాధించి ట్రైనింగు కొరకు ఇంగ్లాండు వెళ్లే అక్కడ నచ్చక స్వాతంత్ర సంగ్రామం లో పాల్గొని ఆజాద్ హింద్ ఫౌజ్ సైనిక దళం ఏర్పాటు చేసి ఆంగ్లేయులుపై దూసుకు వచ్చిన ఒక బుల్లెట్ నేతాజీ అనీ. మీ రక్తాన్ని ధారపోయిండి మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను . స్వేచ్ఛ ఎవరినుండి ఇయ్యబడదు. మనకు మనమే తీసుకోవాలి అనే నినాదాలతో యువతను ఆకర్షించి దేశంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన స్వాతంత్ర సమరయోధుడుఅని. ఈ సందర్భంగా విద్యార్థులు వివరించారు.అనంతరం ఆయన చిత్రానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై భారత్ జై హింద్ నినాదాలతో హోరెత్తించారు.. విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు.

# 25 వేల మందికి అన్న సమారాధన కార్యక్రమం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం స్థానిక 21వ వార్డు కొబ్బరితోటలో వేంచేసి యున్న శ్రీదేవి మహ ంకాళ మ్మతల్లి అమ్మవారి 44వ వార్షిక జాతర మహెూత్సవాలు ముగింపు సందర్భముగా నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళ వారం ఉదయం 11.00 గంటల నుండి 3గంటల వరకు 25 వేలకు మందికి పైనే అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమారాధనలో శాఖాహార, మరియు చికెన్ వంటకాలతో పాటు సత్యసాయి సేవా సంఘం వారు అందరికీ సరిపోయేలా బూరె ప్రసాదం కూడా వడ్డించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తాడేపల్లిగూడెం నియోజకవర్గ జనసేన కన్వీనర్ బొలిసెట్టి శ్రీనివాసు మరియు మాజీ ఎమ్మెల్యే పసల కనక సుందర రావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పాలూరి వెంకటేశ్వరావు , బుద్దాల వెంకట రామారావు జనసేన నాయకులు మాదాసు ఇందు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు . ఈ అఖండ అన్నసమారాదన కార్యక్రమాన్ని నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అద్యక్షులు శ్రీయెగ్గిన నాగబాబు , మరియు కమిటీ సభ్యులు, సత్యసాయి సేవా సంఘం సభ్యులు, స్వచ్ఛంద వాలంటీర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ముగింపు కార్యక్రమాల్లో భాగంగా లడ్డు ప్రసాదం వేలంపాట లో 44 కేజీల పెద్ద లడ్డూను 37,000 వేల రూపాయలకు కొబ్బరితోట ఫ్రెండ్స్ సర్కిల్ తులా నాగు వారి యువ బృందం వేలంపాటలో పాడుకు న్నారు. 21 కేజీల చిన్న లడ్డూను 20,000 వేల రూపాయలకు లోకారెడ్డి మురళి వేలంపాటలో పాడుకున్నారు.

# ఎస్వికెపిలో ఉచిత కంటి పరీక్షా శిబిరం



పెనుగొండ , మేజర్ న్యూస్:స్థానిక ఎస్వికెపి డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పెనుగొండ అటానమస్ లో మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ భీమవరం వారు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసి కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు మరియు అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బందికి పరీక్షలు జరిపారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి అప్పారావు తెలియజేశారు.ఈ రోజుల్లో దృష్టి దోషాలు అనేక రకాలుగా ఉన్నాయని పౌష్టికాహార లోపం, షుగర్ సంబంధిత వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధుల వల్ల కంటిచూపు లోపిస్తున్న కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందువల్ల దీనిపై పై దృష్టి చాలించి కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ కంటికి పరీక్ష శిబిరాన్ని ఉపయోగించుకుని డాక్టర్లు ఇచ్చిన సూచనలు మేరకు కళ్ళఅద్దాలు, మందులు మరియు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈసిబిరం రెండు రోజులు కొనసాగుతుందని ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కంటి శిబిరానికి హాస్పిటల్ మేనేజర్ పోలిశెట్టి శ్రీహరి ,పవన్ మరియు ముగ్గురు హాస్పిటల్ సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీ సంక్రాంతి సూర్యనారాయణ, ఎన్ఎస్ఎస్ అధికారులు టి.దివాకర్ ఆర్.ఎన్.శ్రీనివాస్ పీ. మీరయ్యలు పాల్గొని శిబిరానికి కావలసిన ఏర్పాట్లు చేశారు. ఈ శిబిరాన్ని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు, అధ్యక్షులు శ్రీ పితాని సూర్యనారాయణ, ట్రెజరర్ ఉద్దగిరి రవికుమార్ కళాశాల యాజమాన్యం అభినందించారు.

# దివ్యాంగులను ఆదుకోవాలి

**వైసిపి ఇన్చార్జి గుడాల గోపి**



**పాలకొల్లు ,మేజర్ న్యూస్:**పట్టణంలో అంజలి మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఉండరాజవరపు శేఖర్ వారి కుటుంబ సభ్యులు భోజనాలు ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభం శుభం తెలియని దివ్యాంగులను అందరూ ఆదుకోవాలని, అంజలి మానసిక దివ్యాంగుల పాఠశాల సిబ్బంది ఎంతో శ్రద్ధతో వీరికి ప్రేమ ఆప్యాయతలు అందించడం ఆనంద దాయకమన్నారు,పిల్లలయోగక్షేమాలు తెలుసుకొని సరదాగా వారితో మాట్లాడి వారికి భోజనాలు వడ్డించారు, దాతఉండ్రా జవరపు రాజశేఖర్, అతని కుటుంబ సభ్యులను అభినందించారు, ఈ కార్యక్రమంలో అంజలి మానసిక దివ్యాంగుల పాఠశాల సంస్థ డైరెక్టర్ వి డి వి ప్రసాద్ రావు , వారితో జిల్లా జే సి ఎస్కన్వీనర్ ఖడవల్లి వాసు , నర్సాపురం పార్లమెంటరీ జిల్లా ప్రచార ప్రధాన కార్యదర్శి పసుపులేటి విరస్వామి , లంక చిరంజీవి , నిమ్మకాయల రామకృష్ణ దిగుమర్తి నాగరాజు, సానమండ శాస్త్రి , కోకిడిగడ్డ రాజేంద్రప్రసాద్ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆక్వా రైతుల సమస్యలపై పోరాటం చేస్తాం

**గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు అధ్యక్షులు**




**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం భవనం నందు మంగళవారం పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లా, కృష్ణా జిల్లాలో రైతులు ఇటీవల జరిగిన ఆక్వా 2 కె ర్యాలీలో విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు, ఇంకా మిగిలి ఉన్న ప్రతి ఆక్వా రైతు సంఘం నందు సభ్యులుగా చేరాలని, ప్రభుత్వం తరఫునుంచి రావలసిన అన్ని వసతులు కల్పించే వరకు పోరాటం ఆగదని అన్నారు.

త్వరలో పాలకొల్లు నుండి భీమవరం కలెక్టర్ కార్యాలయానికి బైకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ను కలిసి మెమోరండం ఇస్తామని అన్నారు, మార్చి 31వ తేదీ లోగా ప్రభుత్వం ప్రాసెసింగ్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని అలాగే ఏప్రియల్ నెలలో చలో విజయవాడ సీఎం కార్యాలయానికి కార్లు ర్యాలీతో వెళదామని తెలిపారు, ఆక్వా సంఘం కార్యదర్శి బోనం చిన్నబాబు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఉద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు. కొందరు కావాలని సంఘంపై బురద జల్లి తప్పు దోవపట్టిస్తున్నారని, అలాగే తూనికలలో ఏదైనా వ్యాపారులు తప్పు చేస్తే సంఘానికి తెలియపరచాలన్నారు, మొన్న జరిగిన ర్యాలీకి అన్ని ఖర్చులను రైతులేభరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు,


# హెచ్ఐవి చిన్నారులకు పౌష్టికాహారం ఇవ్వడం అభినందనీయం

**ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు**




**పాలకొల్లు,మేజరన్యూస్:** పాలకొల్లుమానవతా ఆధ్వర్యంలో హెచ్ఐవి బాధిత పిల్లలకు ప్రతినెల క్రమం తప్పకుండా దాతల సహకారంతో పౌష్టికాహారం అందించడం అభినందనీయమని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. స్థానిక కొత్తపేట అర్బన్ హెల్త్ సెంటర్లో 30 మంది హెచ్ఐవి భాదిత పిల్లలకు పౌష్టికాహారం అందజేసిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాటిపాక వేద విద్యాసంస్థల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ అత్తోట రవికుమార్ ఆర్థిక సహాయంతో పౌష్టికాహారం అందించారు. ఆయన్ను ఎమ్మెల్యే రామానాయుడు తో పాటు పలువురు వక్తలు కొనియాడారు. మానవతా అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ హెచ్ఐవి భాదిత పిల్లలకు ప్రతినెల పౌష్టికాహారం అందించడంతోపాటు క్రిస్మస్, సంక్రాంతి పర్వదినాల్లో నూతన దుస్తులను కూడా అందించడం జరిగిందన్నారు. మానవత చేపట్టే సేవా కార్యక్రమాలకు దాతలు ముందుకు రావడం పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మానవతా కన్వీనర్ ముత్యాల రామారావు, పాలకొల్లు శాఖ కోశాధికారి మద్దాల వాసు, సభ్యులు బొక్క రమాకాంత్, కామిశెట్టి అయ్యప్ప నాయుడు, కొమ్ముల మురళీకృష్ణ,చిలుకూరి చిట్టి బుల్లెమ్మ, విన్నకోట వెంకటరమణ, ముత్యాల శ్రీప్రదీప్,ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హెన్నా పాల్గొన్నారు.

# పెదతాడేపల్లి గురుకుల పాఠశాల బ్యాండ్‌కు జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం



తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: జాతీయ స్థాయి పాఠశాల బ్యాండ్ పోటీల్లో పెదతాడేపల్లిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలకు జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిందని ప్రిన్సిపాల్ బి.రాజారావు మంగళవారం తెలిపారు. ఢిల్లీలోని మేజర్ ధ్యాన్చంద్ జాతీయ స్టేడియంలో ఈ నెల 21,22 తేదీల్లో జాతీయ స్థాయి పాఠశాల బ్యాండ్ ' పోటీలు నిర్వహించారు. దీనిలో దేశ వ్యాప్తంగా 14 పాఠశాలలకు చెందిన బ్యాండ్ పోటీల్లో పాల్గొన్నాయి. ఈ పోటీల్లో బాలుర విభాగంలో పెదతాడేపల్లికి చెందిన గురుకుల పాఠశాలకు జాతీయ స్థాయిలో రెండవ స్థానం సాధించిందన్నారు. రిపబ్లిక్ డే వేడుకలు సందర్భంగా కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారని తెలిపారు. సౌత్ జోన్ తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రాతినిధ్యం వహించారు. విద్యార్థుల కృషి, పట్టుదల, క్రమశిక్షణతోపాటు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం లభించిందన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులను సాంఘీక సంక్షేమ శాఖ గురుకులాల సెక్రటరీ మహేష్ కుమార్, రాష్ట్ర సమగ్ర శిక్షణ అభియాన్ అధికారి శ్రీనివాసరావు, రాష్ట్ర దేవాదాయ, ఉప ముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణ, జిల్లా కలెక్టర్. పి.ప్రశాంతి, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. .వెంకటరమణ, డిసిఓ సంజీవరావు, ఎంఈఓ హనుమ, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

# పలు గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్ :**మండల పరిధి తోటపల్లి కనసానిపల్లి, మండల కేంద్రమైన ఆగిరిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాలలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి ఉజ్వలాఉచిత గ్యాస్, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు లబ్ధిదారుల అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నూజివీడు నియోజకవర్గ కన్వీనర్ జి.ఆర్ కె రంగారావు , ఈపిఆర్‌డి సిహెచ్ శేఖర్,సులోచన రాణి,ఐసీడి ఎస్ సూపర్వ్యైజర్ , ఐసిడిఎస్ సూపర్వైజర్ జి రాగమయి, హౌసింగ్ ఏఈ షేక్ అలిముల్లా, ఆగిరిపల్లి పంచాయతీ ఈవో బి.ప్రసాద్,పంచాయతి సెక్రెటర్లు సంగమయ్య, బి.అంజలి,సర్పంచ్‌లు ఆరేపల్లి శ్రీ పద్మ శ్రీనివాసరావు ,చౌవటపల్లి లక్ష్మి విక్టర్ బాబు, కందుల మల్లీశ్వరి ,అమిరిశెట్టి రమణ మండల బిజెపి అధ్యక్షుడు కొవ్వలి బాబురావు, వివిధ శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రధానమంత్రి ఉజ్వలా ఉచిత గ్యాస్,ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు లబ్ధిదారులకి అందజేయడం జరిగింది.